## నేరాల అదుపుకు అవగాహన అవసరం గోకవరం ఎస్ ఐ పవన్ కుమార్



**గోకవరం పెన్ పవర్ మే 06:--** నేరాలు పట్ల ప్రతి ఒక్కరు కనీస అవగాహన కలిగి ఉండాలని తద్వారా నేర నియంత్రణకు ఉపయోగపడుతుందని గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం అయిన గోకవరం గ్రామంలోని ఉపాధి హామీ పథకం కార్మికులను కలిసి వారి పని ప్రదేశం వద్ద కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. గోకవరం ఎస్ఐ మాట్లాడుతూ మహిళల పై జరిగే నేరాలు, సైబర్ నేరాలు అదేవిధంగా పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఉపాధి కూలీ సొమ్ములు వారి ఖాతాలో పడినప్పుడు సైబర్ నేరగాళ్లు వాటిని కాజేయడానికి చూస్తారని, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మన చుట్టూ జరిగే నేరాలు, చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు.

# పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## ఆముదాల బందలో ఘనంగా అంగన్వాడీ పిల్లల గ్రాడ్యుయేషన్ డే



**గంగవరం, పెన్ పవర్, మే6:** గంగవరం సెక్టార్ పరిధిలోని ఆముదాల బంద గ్రామ అంగన్వాడీ కేంద్రంలో 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్‌పీపీ పాఠశాలలో చేరబోయే ఈ చిన్నారులు అంగన్వాడీ కేంద్రంలో తమ ప్రాథమిక విద్యను పూర్తిచేసిన సందర్భంగా వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ తల్లిదండ్రుల సమక్షంలో అంగన్వాడీ కేంద్రంలో నేర్చుకున్న పాఠాలను, నైపుణ్యాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. గ్రాడ్యుయేషన్ డే అంటే అంగన్వాడీ విద్యను పూర్తిచేసి తదుపరి విద్యా దశలోకి అడుగుపెట్టే ముఖ్యమైన రోజు అని నిర్వాహకులు తెలిపారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, అంగన్వాడీ కేంద్రానికి ఎలా ప్రతిరోజూ పంపారో, అదే విధంగా ఎమ్‌పీపీ పాఠశాలకు కూడా క్రమం తప్పకుండా పిల్లలను పంపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమం పిల్లలకు, తల్లిదండ్రులకు ఒక పండుగలా మారింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే. కుమారి, సెక్రటరీ రాజకుమార్, మణి, సిరి లక్ష్మీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు ఆకర్షితులై 60 కుటుంబాలు



**-ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి సమక్షంలో**

**కూనవరం,పెన్ పవర్,మే6.** తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలంలోని సినిమా హాల్ నందు మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్,ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు నేను అందుబాటులో ఉంటానని, కార్యకర్తల సంక్షేమానికి నేను ఎల్లప్పుడూ ప్రాధాన్య ఇస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ ప్రాంతా అభివృద్ధిని 11 మండలాలను ఒక జిల్లాగా ఏర్పాటు చేయడం చారిత్రక నిర్ణయమని అన్నారు. పోలవరం నిర్వాసితుల కోసం యుద్ధ ప్రాతిపదికన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మరియు నష్టపరిహారం అందిస్తామని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎడవల్లి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైయస్సార్ పార్టీలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేకపోయారని,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇచ్చే ఇల్లు మా బాత్రూం అంతా కూడా లేవని నిర్వాసితులను అవమానపరిచి మాట్లాడారని ఇది దారుణమని అన్నారు. టిడిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పొడియం అప్పారావు,చెలికాని ఉమ,ఎడవల్లి కన్యకాపరమేశ్వరి, బారపాటి ప్రకాష్,గడేసుల ప్రేమ్చంద్, రాము,షేక్ రసూల్,ఏచ్చు రాము,సోడే ధనలక్ష్మి,ఇంటి భాస్కర్ రావు,సోమక సత్యనారాయణ,శ్రీమంతుల సతీష్,ఎచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.



## జంబూపట్నం గ్రామంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ..





**ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..**

**కోరుకొండ, పెన్ పవర్, మే 6:** జంబూపట్నం గ్రామంలో లబ్ధిదారులైన రైతులకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు అందజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రైతులకు సాగు భూములపై సర్వహక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన ద్వారా అర్హులైన ప్రతి రైతుకు పాస్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాము. సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు,రెవెన్యూ అధికారులు మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2026 సాగుకు సమతుల్య ఎరువుల వినియోగంపై శిక్షణా కార్యక్రమం






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 06:** ఖరీఫ్ 2026 సాగు సీజన్ నేపథ్యంలో, రైతులకు సమతుల్య ఎరువుల వినియోగంపై శిక్షణా కల్పించేందుకు డాక్టర్ వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీ కింద పనిచేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె, వెంకటరామన్నగూడెంలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.

డాక్టర్ సీహెచ్. కిరణ్ కుమార్, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి మాట్లాడుతూ, "సమతుల్య ఎరువుల వినియోగమే స్థిరమైన వ్యవసాయానికి మూలస్తంభం" అని నొక్కిచెప్పారు. రైతులు తప్పనిసరిగా నేల పరీక్ష చేయించుకోవాలని, ఖరీఫ్ సీజన్ లో మంచి దిగుబడులు సాధించడానికి వివరించిన సూచనలు పాటించాలని కోరారు.

డాక్టర్ రేఖా, ఉద్యానవన శాస్త్రవేత్త, ఉద్యాన పంటలలో సమతుల్య ఎరువుల వినియోగం. కూరగాయలు, పండ్లు, మసాలా పంటలతో సహా తోటకూర పంటలలో రసాయన ఎరువుల సమతుల్య వినియోగం ఎలా ఉండాలో వివరించారు. అధిక ఎరువుల వల్ల పంట నాణ్యత దెబ్బతింటుందని, దిగుబడి తగ్గుతుందని తెలియజేశారు. నేలలోని పోషకాల కొరతను గుర్తించడానికి నేల పరీక్ష ఎంతో అవసరమని నొక్కివక్కాణించారు. ప్రతి రైతు ప్రతి సీజన్ ముందు తన నేలను పరీక్షించుకుని, పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులను వేసుకోవాలని సూచించారు.

డాక్టర్ కె. అర్చన , శాస్త్రవేత్త (వ్యవసాయ విస్తరణ) వారు పచ్చిరొట్ట ప్రాముఖ్యత: నేలలో సేంద్రియ పదార్థం పెంచి, నేల సారాన్ని మెరుగుపరచడానికి పచ్చిరొట్ట పద్ధతి మొదలైనవి) ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. దీనివల్ల రసాయన ఎరువుల అవసరం తగ్గుతుందని తెలిపారు. వరి, మొక్కజొన్న, చెరకు వంటి ప్రధాన వ్యవసాయ పంటలకు కూడా తో పాటు సూక్ష్మపోషకాలు (జింక్, ఐరన్, బోరాన్) ఎంత అవసరమో వివరించారు. డాక్టర్ ఏ. దేవివరప్రసాద్ రెడ్డి , శాస్త్రవేత్త (మత్స్య ఒ పశువైద్య శాస్త్ర) జీవ ఇన్పుట్ల పాత్ర మరియు ప్రాముఖ్యత: రసాయనిక ప్రత్యామ్నాయాలుగా జీవ ఇన్పుట్లు వాడటం వల్ల పర్యావరణానికి మేలు జరగడమే కాక, నేల ఆరోగ్యం కూడా చాలా కాలం నిలుపుకోవచ్చని నిపుణులు వివరించారు. వర్మీ కంపోస్ట్ అనేది ఎర్ర కట్టెల పురుగులు ద్వారా సేంద్రియ వ్యర్థాలు (పశువుల పేడ, పండ్ల/కూరగాయల చెత్త, పొడి ఆకులు) విచ్ఛిన్నం చేయబడి తయారయ్యే అత్యంత సారవంతమైన సేంద్రియ ఎరువు. దీనిని వ్యవసాయ రంగంలో "బ్లాక్ గోల్డ్" గా అభివర్ణిస్తారు.

వర్మీ కంపోస్ట్ తయారీ విధానం:

అనువైన స్థలం ఎంపిక (వేడి, వర్షం తగలని నీడ ప్రదేశం)

వర్మీ బెడ్ (సిమెంట్ తొట్టె లేదా ఇటుకల బెడ్) నిర్మాణం

మంచం తయారీ (వరి గడ్డి, కొబ్బరిబొండం, పశువుల పేడ మిశ్రమం)

ఎర్ర పురుగులను బెడ్ లో వదలడం

ప్రతిరోజు తేమ నియంత్రణ (నీటి చల్లడం)

45-60 రోజులలో పూర్తి ఎరువు సిద్ధం

ఎర్ర పురుగుల ప్రత్యేకత:

ఒక పురుగు రోజుకు తన శరీర బరువుకు సమానమైన వ్యర్థాన్ని తింటుంది.

1000 పురుగులు 2 నెలల్లో 500 కిలోల వ్యర్థాన్ని ఎరువుగా మార్చగలవు.

పురుగులు చనిపోవు; అవి త్వరగా వృద్ధి చెంది సంఖ్యను పెంచుకుంటాయి.

## స్వామివారి సేవలో కూటమి నాయకులు.



**గోపాలపురం, పెన్ పవర్, మే 6.** నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం చోడవరం గ్రామంలో నిర్మించిన శ్రీ విజయ దుర్గ విశ్వేశ్వర సహిత అయ్యప్ప స్వామి వారి దివ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి, గోపాలపురం, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు, బొల్లి శెట్టి శ్రీనివాస్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు, టిడిపి జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు ముళ్ళపూడి బాపిరాజు, జనసేన వీర మహిళ క్రాంతి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు చోడసాని బాపిరాజులు హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో అతిధులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నాయకులు కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులతో పాటు కూటమి నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులకు మద్దతు




**✷ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 6 :** జిల్లాలో ప్రాథమిక రంగానికి చెందిన పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను గుర్తించి, వారికి అవసరమైన అవగాహనతో పాటు ప్రోత్సాహం అందించాలనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, పర్యాటకం, డి.ఆర్.డి.ఏ., మెప్మా శాఖల అధికారులు తమ పరిధిలోని ఔత్సాహికులను పరిశ్రమల స్థాపన వైపు దారితీసేలా చైతన్యం కల్పించాలని సూచించారు. అవసరమైన బ్యాంకు రుణాలు అందేలా బ్యాంకులతో సమన్వయం ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

పరిశ్రమల స్థాపనకు అనుమతులన్నీ సమయపాలనతో మంజూరు అయ్యేలా ఆర్‌టిఐహెచ్, పరిశ్రమల శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ అభివృద్ధి కడియం మండలంలో పూల వ్యర్థాలను ప్రాసెస్ చేసే పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులకు హ్యాండ్‌హోల్డింగ్ అందించాలన్నారు.

ప్రధానమంత్రి ఉపాధి కల్పన కింద 2024--25 ఆర్థిక సంవత్సరంలో రూ.14.56 కోట్ల మార్జిన్ మనీతో తయారీ, సేవల రంగాల్లో 367 యూనిట్లు, 2025--26 సంవత్సరంలో రూ.18.84 కోట్ల మార్జిన్ మనీతో 353 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు.

సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను ఎస్ఎల్ఏ గడువులోపు పరిష్కరించాలని, బ్యాంకుల్లో పెండింగ్ రుణ దరఖాస్తులను వేగవంతంగా మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అమలవుతున్న వివిధ పారిశ్రామిక విధానాల కింద 12 క్లెయిమ్స్‌కు సంబంధించి సుమారు రూ.10.19 కోట్ల రాయితీ మొత్తాన్ని స్క్రూటినీ వెరిఫికేషన్ కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద ఏప్రిల్ 30 నాటికి 3,764 మందికి శిక్షణ పూర్తిచేసి, వారికి అవసరమైన పనిముట్ల కిట్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసే దిశగా అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఆర్ ఎమ్ సి కమిషనర్ రాహుల్ మీనా , రుడా వైస్ చైర్మన్ జీవి ఎస్ ఎన్ మూర్తి, డి ఐ సి జిఎమ్ శ్రీవనిధర్ రామన్, ఏపీ ఐ ఐ సిజోనల్ మేనేజర్ ఏ రమణ రెడ్డి, విద్యుత్ ఎస్ ఈ కె తిలక్ కుమార్ , ఇతర అనుబంధ శాఖల అధికారులు, బ్యాంకర్లు6, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణత ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానం






**కూనవరం,పెన్ పవర్,మే6.**పదవ తరగతి ఫలితాలలో కూనవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 600 మార్కులకు 550 మార్కులు సాధించి హై స్కూల్ టాపర్ గా నిలిచిన మల్లెల జ్యోష్ణ సాగరిక ను మండలంలోని సినిమా హాల్ నందు నిర్వహించిన పార్టీ సమావేశంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి శాలువ కప్పి సన్మానించారు. 2వ స్థానంలో మోతుకూరి శృతి కీర్తన,3వ స్థానంలో కూనారపు హాసిని,బొర్రా జ్వాలా,దల్లి కవిత రెడ్డి లను సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ కష్టం, పట్టుదల,కృషి ఈ విజయానికి తొలిమెట్టని,పట్టుదల సడలకుండా ముందుకు సాగాలని మీ బంగారు భవిష్యత్తుకు చదివే మార్గమని అన్నారు. ఈ స్థాయికి చేరుకునేలా మార్గదర్శకత్వం చూపిన గురువుల సేవలు అమూల్యమని ఆమె కొనియాడారు.

## బలిపాడులో ఉచిత కంటి వైద్య శిబిరం



**అత్తిలి, పెన్ పవర్, మే 6:**అందత్వం నిర్మూలన మన లక్ష్యం కార్యక్రమంలో భాగంగా తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండలం బలిపాడులో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు సత్యనారాయణ 89 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అలాగే అవసరమైన వారికి కళ్ళజోళ్ళు త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కంటి శుక్లాం ఆపరేషన్ రోగులను ఆపరేషన్ నిమిత్తం తరలించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గారపాటి అశోక్ ,జనసేన అధ్యక్షుడు ఆకుల రామచంద్రరావు, దేవస్థానం చైర్మన్ గారపాటి బాబ్జి, ఏఎంసీ డైరెక్టర్ ఆర్ వెంకట సత్యవతి, చంటి ,నరేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్ల పంపిణీ





**అవగాహన బైక్ ర్యాలీ నిర్వహణ**

**కాకినాడ, పెన్ పవర్,మే 6:** ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేస్తూ రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, చేతుల మీదుగా ట్రాఫిక్-1, 2 స్టేషన్ల సిబ్బందికి హెల్మెట్లు అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఎండ తీవ్రత నుండి రక్షణ కోసం పోలీసు సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు. అనంతరం హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవ్‌రాజ్ మనీష్ నేతృత్వంలో పట్టణంలోని ప్రధాన జంక్షన్ల మీదుగా ట్రాఫిక్ పోలీసులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. "హెల్మెట్ ధరిద్దాం -- ప్రాణాలు కాపాడుకుందాం" అనే నినాదంతో సాగిన ఈ ర్యాలీలో వాహనదారులు, వెనుక కూర్చునే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ల పంపిణీకి సహకరించిన కాకినాడలోని హోండా, బజాజ్, టీవీఎస్, రాయల్ ఎన్ఫీల్డ్, హీరో షోరూమ్ యాజమాన్యాలకు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేసిన అన్నమ్మ ఘాటీ మెడికల్ అసోసియేషన్‌కు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, ఎస్డీపీఓ పాటిల్ దేవ్‌రాజ్ మనీష్,ఎస్బీ డీఎస్పీ కెవివి సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావు,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ఎన్.రమేష్,డి. రామారావు, ట్రాఫిక్ ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ప్రభుత్వ పాఠశాలల విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

-బడి పిలుస్తుంది కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు.




**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, మే 6:** ప్రభుత్వ పాఠశాలల విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్యేక అధికారి,ఎ శ్రీనివాసరావు అన్నారు.

బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దిపాలెం గ్రామంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నుండి ఇద్దరు పిల్లలను, కాన్వెంట్ నుండి మూడు నాలుగు తరగతుల విద్యార్థులను ఇద్దరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,ఎం వి ఆర్ కుమార్ బాబు, ఎంఈఓ లు, వి రాజబాబు వై అచ్చిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి, కోడి శ్రీనివాసరావు,విద్యా కమిటీ చైర్మన్ తోపాటు పలువురు ఉపాధ్యాయులు,అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రామవరంలో హత్యకు గురైన వ్యక్తి



**జగ్గంపేట, పెన్ పవర్, మే 6:** కుటుంబ కలహాలతో వ్యక్తి హత్యకు గురైన సంఘటన జగ్గంపేట మండలంలో బుధవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి జగ్గంపేట పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన రావుల సత్తిబాబు (43) ఈనెల 5వతేదీన సాయంత్రం తన భార్యతో కుటుంబ గొడవలపై మాట్లాడేందుకు రాజానగరం గ్రామానికి వెళ్తున్నానని చెప్పి తన మోటారుసైకిల్ పై బయలుదేరాడు. అయితే 6వతేదీన బుధవారం ఉదయం రామవరం సచివాలయం సమీపంలో కాలువ గట్టు వద్ద అతని మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు తన సిబ్బందితో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహంపై గాయాలు కనిపించడంతో హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు నిర్ధారించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హత్యకేసుగా నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో కుటుంబ వివాదాలు కారణమై ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈకేసుకు సంబంధించి అనుమానితులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. సంఘటన స్థలం నుంచి ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు వేగంగా కొనసాగిస్తున్నారు. నింధితులను త్వరలోనే అరెస్టుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగ్గంపేట ఎస్ఐ రఘునాధరావు తెలిపారు.

# ఆదిత్య యూనివర్సిటీ లో రక్తదాన శిబిరం






**గండేపల్లి, పెన్ పవర్, మే 06:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ నందు రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా ఎం బి శ్రీనివాస్, ప్రో.వైస్ ఛాన్సలర్ డా. ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్ డా. జి.సురేష్,డీన్ డి కిషోర్,డీన్.ప్రొఫెసర్ వి.సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఎం.బి.శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని రక్త దానం యొక్క ఆవశ్యకతను గుర్తించి ఆదిత్య యాజమాన్యం ప్రతీ సంవత్సరం ఆదిత్య వ్యవస్థాపక సభ్యులు, ఆదిత్య విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ శ్రీమతి నల్లమిల్లి లక్ష్మీరాజ్యం జన్మదినం జనవరి 28 తేదీ (ఆదిత్య వ్యవస్థాపక దినోత్సవం-ఫౌండర్స్-డే) సందర్భంగా మరియు ఆగస్టు నెలలో అదేవిధంగా బ్లడ్ బ్యాంకు ప్రతినిధుల సూచనతో వేసవిలో బ్లడ్ బ్యాంకు లో రక్త నిధులు కొరత సందర్భంగా మే నెలలో ను ఈ విధంగా తప్పనిసరిగా సంవత్సరానికి మూడు సార్లు మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ అవసరం మేరకు ప్రతి రెండు నెలలకు విద్యార్థులు బ్లడ్ బ్యాంకు లకు వందల సంఖ్యలో రక్తదానం చేయడం జరుగుతుందని అంతేకాకుండా కొన్ని రేర్ గ్రూప్ ల రక్తదాతలును గుర్తించి అత్యవసర సందర్భాల్లో ఫోన్ ద్వారా సమాచారం అందుకుని రక్తదానం చేసే విధంగా కొన్ని గ్రూపులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ పెద్దాపురం, రోటరీ బ్లడ్ బ్యాంక్ కాకినాడ వారు విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ రాజమహేంద్రవరం రక్తాన్ని సేకరించటం జరిగింది అని డా. ఆదిరెడ్డి రమేష్ తెలియజేశారు. రక్తదానాన్ని సిబ్బంది మరియు విద్యార్థులందరూ ఒక అలవాటుగా మార్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 369 యూనిట్ల బ్లడ్ ప్యాకెట్ లను సేకరించగా వివిధ విభాగాల డీన్ లు, బ్లడ్ బ్యాంక్ ల ప్రతినిధులు డాక్టర్లు మరియు వివిధ విభాగాధిపతులు, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు, ఆదిత్య యూత్ రెడ్ క్రాస్ యూనిట్ కో.ఆర్డినేటర్ పి. శివకుమార్, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్. డా. ఐ . వి.వీరాంజనేయులు,లియో క్లబ్ కో.ఆర్డినేటర్ ఎన్.నరేశ్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# బైక్ ప్రమాద బాధితుడికి మంత్రి సుభాష్ ఆర్థిక సహాయం

**కాజులూరు, పెన్ పవర్,మే 6:** కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన జక్కిలింక సుబ్బారావుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం అందించారు. రెండు నెలల క్రితం జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుబ్బారావు ప్రైవేటు ఆసుపత్రిలో వెన్నెముక శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కుటుంబ పోషణ కష్టతరంగా మారిన నేపథ్యంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా శ్రీను ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన మంత్రి సుభాష్ రూ.10,000 చెక్కును నక్కా శ్రీనుకు అందజేయగా, బుధవారం ఆయన చేతుల మీదుగా సుబ్బారావుకు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అంగర కృష్ణ,అంగర శ్రీను, నక్కా శ్రీను,వనమాడి శ్రీను,మాధవరపు శ్రీరామ్ మూర్తి,మందాల రమణ తదితరులు పాల్గొన్నారు.



